TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 245 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.02.04.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## అంచనాలకు ఆమడదూరంలో రెవెన్యూ వ్యయం!



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:రాష్ట్రంలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వానికి ఆశించిన ఆదాయం రాలేదు. దీంతో ఆదాయానికి సంబంధించిన అంచనాలు, వ్యయం మధ్య భారీగా లోటు ఏర్పడింది. భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) నివేదిక ఈ అంశాలను ప్రకటించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.2.29 లక్షల కోట్ల రాబడులు వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. కానీ 2026 జనవరి నాటికి ప్రభుత్వం రూ.1.38 (60.23 శాతం) లక్షల కోట్లు మాత్రమే రావడం గమనార్హం. ఫిబ్రవరి, మార్చి కలిపినా 75 నుంచి 80 శాతం వరకు చేరే అవకాశమున్నది. అదే కాలానికి రెవెన్యూ వ్యయం 2.26 లక్షల కోట్లు అని అంచనా వేస్తే జనవరి నాటికి రూ.రూ.1.48 (65.62 శాతం) లక్షల కోట్లు ఖర్చు చేసింది. ఫిబ్రవరి, మార్చి కలిపినా ఆ వ్యయం 80 శాతానికి చేరుకునే అవకాశమున్నది.

దీంతో గత ఆర్థిక సంవత్సరంలో ఆదాయ, వ్యయాల లక్ష్యాలను ప్రభుత్వం పూర్తిగా సాధించే అవకాశం లేదని తెలుస్తున్నది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ రాబడుల లక్ష్యం రూ.2.41 లక్షల కోట్లు అని ప్రకటించింది. ఇదే కాలంలో రెవెన్యూ వ్యయం రూ.2.34 లక్షల కోట్లు ఉంటుందని అంచనా వేసింది. గత అనుభవాలు ఉన్నా రెవెన్యూ ఆదాయం, వ్యయానికి సంబంధించి అంచనాలు భారీగా పెంచడం గమనార్హం. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.2.21 లక్షల కోట్ల ఆదాయం లక్ష్యంగా నిర్దేశించుకుంది. కానీ వాస్తవంగా వచ్చింది రూ.1.77 లక్షల కోట్లు మాత్రమే. కాగ్ ఫైనాన్స్ అకౌంట్స్ నివేదిక ప్రకారం రాష్ట్రం మొత్తం రెవెన్యూ, మూలధన వ్యయాలను కలిపి రూ.2.74 లక్షల కోట్లు అని అంచనా వేసింది. కానీ వాస్తవ ఖర్చు రూ.2.18 (80 శాతం) లక్షల కోట్లు మాత్రమే. ఈ గణాంకాలను బట్టి అంచనాలు భారీగా ఉన్నా వాటిని చేరుకోవడం కష్టంగా ఉన్నది. ఆదాయ వ్యయం అంచనాలకు వాస్తవ ఖర్చుకు ఆమడదూరంలో ఉన్నది.

పెరిగిన మూలధన వ్యయం

రాష్ట్రంలో రెవెన్యూ వ్యయం తగ్గింది. కానీ మూలధన వ్యయం పెరగడం గమనార్హం. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మూలధన వ్యయం రూ.33,487 కోట్లు అంచనా వేస్తే రూ.36,082 (109 శాతం) కోట్లకు పెరిగింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.36,504.45 కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఏడాది జనవరి నాటికి రూ.44,376.34 (121 శాతం) కోట్లు ఖరు చేసింది. ఫిబ్రవరి, మార్చిలో మూలధన వ్యయం కలిపితే అది రూ.60 వేల కోట్లకు చేరుకునే అవకాశమున్నది.

వడ్డీ, జీతాలు, పెన్షన్ల భారం పెరుగుదల

రాష్ట్రంలో వడ్డీ చెల్లింపుల భారం పెరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.17,739 కోట్లు వడ్డీ చెల్లింపులు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కానీ రూ.26,688 కోట్లు చెల్లించడం గమనార్హం. అంటే రూ.తొమ్మిది వేల కోట్లు అధికంగా చెల్లించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వడ్డీ చెల్లింపులు రూ.19,369.02 కోట్లు చెల్లించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ ఏడాది జనవరి నాటికి 24,085.22 (124.35 శాతం) కోట్లు చెల్లించింది. అంటే జనవరి నాటికే రూ.4,716.2 కోట్లు అదనంగా చెల్లింపులు చేసిది.

ఇంకా ఫిబ్రవరి, మార్చి కలిపితే వడ్డీ చెల్లింపులు రూ.30 వేల కోట్లకు చేరే అవకాశమున్నది. జీతాలు రూ.44,478.87 కోట్లు చెల్లించాలని అంచనా వేస్తే జనవరి నాటికి రూ.39,858.28 (89.61 శాతం) కోట్లు చెల్లించింది. పెన్షన్లకు సంబంధించి రూ.13,109.67 కోట్లు చెల్లించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ ఏడాది జనవరి నాటికే రూ.15,717.10 (119 శాతం) కోట్లు చెల్లించింది. దీంతో ప్రభుత్వంపై వడ్డీలు, జీతాలు, పెన్షన్ల భారం పెరిగిందని తెలుస్తున్నది. ఇవి బడ్జెట్ అంచనాలను మించి ఖర్చు చేయడం గమనార్హం.

పన్నేతర ఆదాయం అంతంతే

ప్రభుత్వానికి రెవెన్యూ ఆదాయం తగ్గుతున్నది. అంచనాలకు అనుగుణంగా రాబడి రావడం లేదు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.2.21 లక్షల కోట్ల ఆదాయం వస్తుంని అంచనా వేసింది. కానీ వాస్తవంగా రూ.1.69 లక్షల కోట్లు మాత్రమే రావడం గమనార్హం. అంటే రెవెన్యూ ఆదాయంలో లోటు రూ.52 లక్షల కోట్లు ఉన్నది. ఇక పన్నేతర ఆదాయం కూడా ప్రభుత్వం ఆశించినట్టుగా రావడం లేదు. 2024-25లో రూ.35,208 కోట్లు వస్తాయని అంచనా వేస్తే రూ.23,607 కోట్లు మాత్రమే వచ్చాయి. 2025-26లో రూ.31,618.77 కోట్లు వస్తాయని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ ఏడాది జనవరి నాటికి రూ.7,864.18 (24.87 శాతం) కోట్లు మాత్రమే వచ్చాయి. ఫిబ్రవరి, మార్చితో కలిపితే రూ.15 వేల కోట్లకు చేరొచ్చు. అయినా పన్నేతర ఆదాయం ఆశించిన స్థాయిలో రావడం లేదని అర్థమవుతున్నది. 2024-25లో గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద కేంద్ర ప్రభుత్వం రూ.21,636 కోట్లు ఇస్తుందని అంచనా వేసింది.

కానీ రూ.7,913 (36.57 శాతం) కోట్ల నిధులను విడుదల చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద రూ.22,782.50 కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. కానీ జనవరి నాటికి రూ.4,213.29 (18.49 శాతం) కోట్లు ఇచ్చింది. గత ఆర్థిక సంవత్సరంలో మూలధన ఆదాయం రూ.55,116.67 కోట్లు వస్తాయని అంచనా వేస్తే జనవరి నాటికి రూ.69,187.07 కోట్లు రావడం గమనార్హం. 2024-25లో రెవెన్యూ లోటు రూ.తొమ్మిది వేల కోట్లు నమోదైంది. 2025-26లో జనవరి నాటికి రూ.10,566.34 కోట్లు నమోదైంది. ఫిబ్రవరి, మార్చి కలిపితే రెవెన్యూ లోటు మరింత పెరగనుంది.

## క్యాతనపల్లి మున్సిపాలిటీలో పరోక్ష ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి





అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య ఏప్రిల్ 01, 2026: ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ పరోక్ష ఎన్నికలను పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య సూచించారు. ఏప్రిల్ 4, 2026న నిర్వహించనున్న పరోక్ష ఎన్నికల దృష్ట్యా బుధవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయం, ఎన్నికల వేదికలను స్థానిక ఏసీపీ, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్‌తో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికల నోటీసులను ఎన్నికైన కౌన్సిలర్లకు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కౌన్సిలర్లకు కూర్చునే ఏర్పాట్లు, సమావేశ మందిరంలో సక్రమంగా అమరికలు, భద్రతా ఏర్పాట్లు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

ఎన్నికల సజావుగా జరిగేలా వేదిక, మైక్ వ్యవస్థ, రికార్డు నిర్వహణ వంటి అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు..

అసిస్టెంట్ ఇంజనీర్‌కు ప్రత్యేకంగా సూచనలు ఇస్తూ, ఎన్నికల వేదిక పరిసర ప్రాంతాలలో బారికేడింగ్‌ను సక్రమంగా ఏర్పాటు చేసి అనవసర గుంపులు చేరకుండా చర్యలు తీసుకోవాలని, వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలు కేటాయించి రాకపోకలు సులభంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. సమావేశ ప్రాంగణంలో తాగునీరు, విద్యుత్, శానిటేషన్ వంటి మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసి, ఎలాంటి లోపాలు తలెత్తకుండా పర్యవేక్షించాలని తెలిపారు.

చట్టం--శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా స్థానిక ఏసీపీ, సీఐలు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని, ఎటువంటి అనూహ్య పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.

మున్సిపల్ కమిషనర్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి, పరోక్ష ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏసీపీ, సీఐ, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, అసిస్టెంట్ ఇంజనీర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి కి 4 లైన్ నిర్మాణం చేపట్టండి

### బాసర వంతెన కు రక్షణ కంచె ఏర్పాటు చేయండి

### బాసర నుండి మహూర్ జాతీయ రహదారి అనుసంధాన పనులు ప్రారంభించండి

### ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ని కలిసిన ఎమ్మెల్యే పవార్ పవార్ రామరావ్ పటేల్





అమృత్ తెలంగాణ బాసర న్యూస్ బాసరనుండి బిద్రేల్లి వరకు దేగాం నుండి భైంసా వరకు జాతీయ రహదారి కి ఫోర్ (4)లైన్ మార్గం ఏర్పాటు చేయాలని కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి కి ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ విన్నవించారు. ఎంపి నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ తో కలిసి బుధవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు.బాసర నుండి భైంసా వరకు రహదారి పై ప్రమాద స్థలాలను గుర్తించి, ప్రమాదాలు జరుగకుండా 4 లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా బాసర గోదావరి నది ఉన్న బ్రిడ్జి వద్ద ప్రమాదాలు జరుగకుండా రక్షణ కంచె లను ఏర్పాటు చేయాలన్నారు.. బాసర నుండి మహోర్ కు జాతీయ రహదారి అనుసంధాన విషయమై కేంద్ర మంత్రి ని కోరగా, రహదారి సంబందించిన ఫైల్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వద్ద ఉందని త్వరలో నిధులు మంజూరు అవుతాయని కేంద్ర మంత్రి చెప్పినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మరిన్ని రోడ్లకు నిధులు అడగడం జరిగిందని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు..

## విద్యారంగ అభివృద్ధి, మహిళల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ ఏప్రిల్ 1, 2026: ప్రభుత్వంవిద్య, వైద్య రంగాల అభివృద్ధి, మహిళల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల అభివృద్ధి పనులు, తరగతి గదులు, మూత్రశాలలు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులను పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు.

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ తో కలిసి రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రక్రియ వేగవంతం చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. కార్యాలయ హాజరు పట్టిక పరిశీలించి సమయపాలన పాటించని 11 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు, ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని తెలిపారు.

అనంతరం మండలంలోని బట్వాన్పల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 15 రోజుల కార్యచరణలో భాగంగా వైద్య శిబిరం నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. శిబిరానికి వచ్చే ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను ఉచితంగా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ : ధన్యవాదాలు

### సమస్య తీర్చినందుకు జిల్లా ఎస్పీకి శాలువాతో సత్కరించిన బాధితులు.

### 8 లక్షల డబ్బు తిరిగి బాధితులకు అందజేత.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ వివరాలలో ఐదు సంవత్సరాలక్రితంబజార్హత్నూర్ మండలం చందు నాయక్ తండకు చెందిన రాజేశ్వర్ ఏఈఓ మరియు ఇద్దరు రైతులు రబ్డే రవి, పద్వల్ కవీందర్ ముగ్గురు కలిసి గతంలో పనిచేసిన బోథ్ అగ్రికల్చర్ ఏవో, ద్యాగాల భాస్కర్ కు 800000 రూపాయలను అత్యవసర పరిస్థితులు ఉన్నవి అని అడగగా ఇవ్వడం జరిగిందని, ఎన్నిసార్లు అడిగినా తిరిగి డబ్బులు ఇవ్వకపోయేసరికి,జనవరి నెల నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌కి సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల రోజున తమ సమస్యను తెలియజేశారు. ఈ సమస్యను విన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌వెంటనేబోథ్‌సీఐ డీ గురుస్వామి సమస్య సామరస్యంగా పరిష్కరించాలని ఆదేశించగా, డి గురుస్వామి అప్పు తీసుకున్న వ్యక్తిని పిలిపించి కౌన్సిలింగ్ చేయగా రెండు నెలల్లో తిరిగి ఇస్తాననిచెప్పడంతో, మార్చ్ 30 వ తారీఖున బాధితుల వద్ద తీసుకున్న పూర్తి డబ్బులు తిరిగి ఇచ్చేయడంతో సంతోషంవ్యక్తం చేసినబాధితులు జిల్లా ఎస్పీకి ఈరోజు పోలీసు ముఖ్య కార్యాలయంనందు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారుతిరిగిరావనుకున్న డబ్బులు రావడంతో బాధితులు జిల్లా ఎస్పీకి శతకోటి వందనాలు అంటూ సంతోషం వ్యక్తం చేశారు.



# ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి: జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు.





ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ముందస్తు ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలిస్తున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నిర్మల్ జిల్లా ఖానాపూర్ ఏప్రిల్ 1 అమృత్ తెలంగాణ ఏప్రిల్ నాలుగవ తేదీన (శనివారం) ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన, ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయంలో, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికైన కౌన్సిలర్లకు పార్టీల వారిగా సీటింగ్ ఏర్పాటు చేసి, త్రాగునీరు అందించాలని పేర్కొన్నారు. తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని వివరించారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టి, తొలిసారి ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయానికి వచ్చినందున అదనపు కలెక్టర్ ను, మున్సిపల్ కమిషనర్, తదితర అధికారులు శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో సీపీవో జీవరత్నం, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో రమాకాంత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆధునిక యంత్రాలతో వ్యవసాయ పనులు సులువు: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





వ్యవసాయ ఆధునిక యంత్రాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్

నిర్మల్ జిల్లా కలెక్టరేట్ ఏప్రిల్ 1 అమృత్ తెలంగాణ వ్యవసాయ పనుల్లో ఆధునిక యంత్రాల వాడకం వల్ల వ్యవసాయ పనులు సులభతరం అవుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం కలెక్టరేట్ ప్రాంగణంలో, సారంగాపూర్ మండలం కౌట్ల (బి) రైతు సంఘానికి 3 లక్షల 85 వేల సబ్సిడీతో మంజూరైన డ్రోన్, పనిముట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ పనుల్లో ఆధునిక వ్యవసాయ పనిముట్లు భాగస్వామ్యం చేయడం వల్ల రైతులు ఎంతో లాభం పొందుతారని, పనులు అన్ని తక్కువ కాలంలో, తక్కువ శ్రమతో పూర్తవుతాయని పేర్కొన్నారు. దీనివల్ల రైతుకు సమయం, డబ్బు ఆదా అవుతాయని అన్నారు. మరింతమంది రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, ఇతర అధికారులు, రైతులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాధలో ఓదార్పు .....బాధిత కుటుంబాలకు పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి





బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా కుబీర్ ఏప్రిల్ 1అమృత్ తెలంగాణ కుబేర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కందూర్ సంతోష్, అక్క కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశత్తు మరణించడంతో. వారి కుటుంబ సభ్యులను అదేవిధంగా ఫయాజ్, కొద్దిరోజుల క్రితం ప్రమాద వశత్తు వాగులో పడి మృతి చెందడంతో. వారి కుటుంబ సభ్యులను ఆది నాన్నగారు అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించటం జరిగింది. మాజీ ఎమ్మెల్యే వెంటా ఏఎంసీ చైర్మన్ గౌనె కళ్యాణ్, స్థానిక సర్పంచ్ కే . సాయినాథ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ రాములు మాజీ సర్పంచ్ పి. విజయకుమార్, ఏఎంసీ డైరెక్టర్ అరుణ్ డాక్టర్ పెంటజీ, సూది రాజన్న, నారా మలేష్,సాయినాథ్, జి. సాయినాథ్, దత్తు, బక్కన్న, గంగయ్య, మిలింద్, జావీద్ ఖాన్, కే శివదాస్,శంకర్ మరియు మండల సీనియర్ కార్యకర్తలు ఉన్నారు.

# దివ్యాంగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం మరో కీలక ముందడుగు వేసింది. జిల్లాలోని దివ్యాంగులు తమ వైకల్యాన్ని నిర్ధారించుకునేందుకు (SADAREM/UDID) సౌకర్యం కల్పిస్తూ, రిమ్స్ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన 'వైకల్యం మూల్యాంకన కేంద్రం'ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం ప్రారంభించారు.





రిబ్బన్ కట్ చేస్తున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ పక్కన రిమ్స్ డైరెక్టర్ జయసింగ్ రాథోడ్

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు వైకల్య నిర్ధారణ పత్రాల కోసం దివ్యాంగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వచ్చేదని తెలిపారు. ఇప్పుడు రిమ్స్ ఆసుపత్రిలోని క్రిటికల్ కేర్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా అన్ని రకాల వైద్య పరీక్షలు ఒకే చోట సులభంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ కేంద్రంలో నిపుణులైన వైద్య బృందం సేవలు అందించడమే కాకుండా, అవసరమైన ఆధునిక పరికరాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థుల సౌకర్యార్థం తాగునీరు, వేచి ఉండే గదులు వంటి మౌలిక సదుపాయాలు కూడా కల్పించామని వివరించారు. జిల్లాలోని దివ్యాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని UDID కార్డులు పొందడం ద్వారా ప్రభుత్వ పథకాల లబ్ధిని సులభంగా పొందాలని కలెక్టర్ సూచించారు. కేంద్రానికి వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరితగతిన పరీక్షలు నిర్వహించి సర్టిఫికేట్లు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ డా. జైసింగ్, జిల్లా మహిళా సంక్షేమ అధికారి మిల్కా, DRDA పీడీ రవీందర్ రాథోడ్, రాజుఞా హైదరాబాద్ ప్రతినిధి, మెడికల్ డిప్యూటీ సూపరింటెండెంట్ డా. దీపక్ పుష్కర్, వికలాంగుల యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లా మహిళా సంఘాలకు అవార్డులు లభించడం గర్వకారణం: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



మహిళా సంఘాలకు అవార్డులు వచ్చిన సందర్భంగా వారిని సన్మానించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ఏప్రిల్ 1అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా మహిళా సంఘాలకు ఇటీవలి రాష్ట్ర స్థాయి అవార్డులు లభించినందుకు కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కలెక్టర్ ను ఆ శాఖ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులను, సిబ్బందిని శాలువాలతో సన్మానించి, అభినందించారు. అధికారులు, సిబ్బంది చేసిన కృషి గొప్పదని హర్షం వ్యక్తం చేశారు. మున్ముందు రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ, జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడపాలని అన్నారు. అవార్డులు సాధించేలా ప్రోత్సహించినందుకు కలెక్టర్ కు అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్దేశిత ప్రణాళిక ప్రకారం సాగాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



ప్రజా పాలన ప్రగతి పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ఏప్రిల్ 1 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లాలో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్దేశిత ప్రణాళిక ప్రకారం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో కొనసాగుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రేపటి రోజున గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో గ్రామ, వార్డు సభలను నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ గ్రామ సభల్లో భాగంగా, ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. వివిధ పథకాల రూపాలలో లబ్ధి పొందిన వారి వివరాలు వెల్లడించాలని చెప్పారు. గ్రామ సభలకు హాజరయ్యే వారికి అవసరమగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నందున నిర్ణీత సమయంలో గ్రామ సభలను ముగించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ జీవరత్నం, డిపివో శ్రీనివాస్, జెడ్పీ సీఈవో గోవింద్, మున్సిపల్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జనగణన--2027 సన్నాహకాలను సమర్థవంతంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ రాజర్షి షా




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జనగణన--2027 సన్నాహకాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణన ప్రక్రియ దేశ అభివృద్ధి ప్రణాళికలకు పునాది వంటిదని, అందువల్ల ప్రతి దశను కచ్చితంగా, సమయపాలనతో పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గృహ సముదాయాల గుర్తింపు (హౌజ్ లిస్టింగ్), బ్లాకుల విభజన, డేటా నమోదు వంటి అంశాలను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం చేపట్టాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో పని చేసే సిబ్బందికి అవసరమైన శిక్షణ, అవగాహన కల్పించడంలో ఎలాంటి లోటు లేకుండా చూడాలని తెలిపారు. సాంకేతిక వేదికల వినియోగంలో అధికారులు నైపుణ్యం సాధించి, సమాచారాన్ని సమగ్రంగా నమోదు చేయాలని ఆదేశించారు. జనగణన పనుల్లో సమన్వయం ఎంతో కీలకమని పేర్కొన్న కలెక్టర్, తహసీల్దార్లు తమ పరిధిలోని సిబ్బందిని సమర్థవంతంగా పర్యవేక్షిస్తూ, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి దశలో పురోగతిని పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, తహసీల్దార్లు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మా కుల దేవత భూమిని కాపాడుకుంటాం..

ఊరుకొండ : మాదారం గ్రామ కులదేవత అయిన ఎల్లమ్మ దేవాలయ భూమిని మాదిగలంతా ఏకమై పోరాటం చేసి కాపాడు కోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గుడిగానిపల్లి రాజుమాదిగ, డాక్టర్ నాగార్జునమాదిగ లు అన్నారు. బుధవారం ఊరుకొండ మండలంలోని మాదారం గ్రామ శివారులోని సర్వే నెంబర్ 628/2లో ఒక ఎకరా భూమిని ఇదే గ్రామానికి చెందిన మహమ్మద్ జాంగీర్ అనే వ్యక్తి గత 40 సంవత్సరాల క్రితం మా కుల దేవత రేణుక ఎల్లమ్మ దేవాలయ భూమి కి ఇవ్వడం జరిగిందని, ఇదే గ్రామానికి చెందిన కోమటి అనంతరాములు మరియు జనంపల్లి నర్సిములు అనే ఇద్దరితో మా పెద్దలు డబ్బులకు కొనుకోవడం జరిగిందని తెలిపారు. నాటి నుండి నేటి వరకు మా మాదిగలము మోఖ మీద ఉన్నామని చెప్పారు. ఇట్టి స్థలంలో గుడి నిర్మాణం చేస్తుంటే కోమటి వాళ్ళు మాది స్థలం అని దౌర్జన్యంతో అక్రమంగా పేకు డాక్యుమెంట్ సృష్టించి పోలీస్ అధికారులకు చూయించి అక్రమంగా మా మాదిగ యువకుల పై కేసులు పెట్టడం జరిగిందని విమర్శించారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను

## వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా




అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



హాజరైన జిల్లా అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి బజార్‌హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో ఈ నెల 6వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించనున్న నేపథ్యంలో, ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి ఆయన పిప్రి గ్రామంలో పర్యటించి, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా హెలిప్యాడ్, బహిరంగ సభా స్థలిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం స్థానిక రైతు వేదికలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఆరు నెలల్లో జిల్లాలో జరిగిన కార్యక్రమాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, సీఎం సభకు సుమారు 30 వేల నుండి 50 వేల మంది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. హెలిప్యాడ్ నుంచి సభా వేదిక వరకు డబుల్ బ్యారికేటింగ్ ఏర్పాటు చేయాలని, ప్రజల రాకపోకలకు సౌకర్యవంతమైన మార్గాలు కల్పించాలని ఆదేశించారు. సభకు వచ్చే ప్రజలకు తాగునీటి సౌకర్యం సభా ప్రాంగణం లోపలే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఇబ్బంది కలగకుండా షామియానాలు, నీడ ఏర్పాట్లు చేయాలని, వైద్య ఆరోగ్య శాఖ ఐసీయూ అంబులెన్సులతో పాటు అత్యవసర మందులతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ స్థలాలను ముందుగానే గుర్తించి, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొనే



స్థలాన్ని పరిశీలిస్తున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ మరియు ఎస్ పి

అధికారులందరికీ ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఐ టి డి ఏ పి ఓ యువరాజ్ మర్మాట్, ఆర్ డి ఓ స్రవంతి, డి ఎస్పీ జీవన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ జవాన్లకు ఘన స్వాగతం పలికిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



ఆర్మీ జవాలను సన్మానిస్తున్న ఆడే గజేందర్



ర్యాలీలో పాల్గొన్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ బజార్ హత్నూర్ మండలం గిర్నూర్ గ్రామానికి చెందిన ప్రకాష్ మరియు రవీందర్‌లు ఆర్మీలో జీడీగా సేవలందించి పదవీ విరమణ అనంతరం తొలిసారిగా స్వగ్రామానికి చేరుకుంటుండగా, నేరడిగొండలోని క్యాంప్ కార్యాలయంలో వారిని ఆత్మీయంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించిన ఆడే గజేందర్ ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, దేశ సేవలో విశిష్టంగా పనిచేసిన సైనికులు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని కొనియాడారు. వారి సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు అనంతరం నేరడిగొండ నుంచి ఇచ్చోడ వరకు జవాన్లతో కలిసి ప్రయాణించి, ఇచ్చోడ మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున ప్రజలు, నాయకులు పాల్గొని జవాన్లకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్యవతి కోటేశ్వర్, గిర్నూర్ సర్పంచ్ ప్రియాంక భీమేష్,నారాయణ,రమేష్,గణేష్, కండ్లీ సర్పంచ్ అనిత రాంకిషన్, నియోజకవర్గ మైనారిటీ చైర్మన్ ముస్తఫా, నియోజకవర్గ ఎస్సి సెల్ చైర్మన్ కొత్తూరి లక్ష్మణ్, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డి, మాజీ ఎంపీటీసీ జాహిద్,పాల శంకర్,యండి సద్దాం, రషీద్, దయాకర్, మురళి,రవి గంగాధర సాయి, తదితరులు ఉన్నారు

# పదవి విరమణ కార్యక్రమానికి హాజరయిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## ఉపాధ్యాయులు లేకుండా విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణం కష్టం



జాదవ్ అంబరావ్ దంపతులను సన్మానిస్తున్న శాసనసభ్యులు అనిల్ జాదవ్ పక్కన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ ఆడే గజేందర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పక్కన ఆడే గజేందర్ దృశ్యం

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నెరడిగొండ మండలంలోని కుంటాల ఆశ్రమ బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న జి. అంబరావ్ ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మరియు ఆడే గజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబరావ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించిన అంబరావ్ పిల్లలని



హాజరైన ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు

తమ సొంత బిడ్డలుగా చూశారని, పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఎల్లప్పుడూ తమ వద్దకు తీసుకొచ్చి అభివృద్ధిలో సైతం భాగస్వామ్యం అయ్యారని, పదవి విరమణ పొందిన కూడా విద్యార్థినిలకు దిశానిర్దేశం చేయాలని కోరారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# బాబూ జగ్జీవన్ రామ్, డా. బి.ఆర్. అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



జిల్లా కలెక్టర్ కు మహనీయుల చిత్రపటం అందజేస్తున్న ఎస్సీ సంఘాలు నాయకులు దృశ్యం



సమావేశానికి హాజరైన దళిత సంఘాల నాయకులు దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్, డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణ, ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించి ఆయన దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 5 న డా.బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి, 14 న డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ మహనీయుల ఆశయాలను స్మరించుకుంటూ, వారి సేవలను భావితరాలకు చాటిచెప్పేలా కార్యక్రమాలను రూపొందించాలన్నారు. మహనీయుల జీవిత చరిత్రను ప్రతిబింబించేలా ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. వేడుకలు జరిగే ప్రాంతాల్లో త్రాగునీరు, విద్యుత్ దీపాలు, కలర్ పెయింటింగ్ వంటి పనులను మున్సిపల్ శాఖ తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతి గృహాల విద్యార్థులతో పాటు వార్డెన్లు తప్పనిసరిగా వేడుకల్లో పాల్గొనేలా చూడాలన్నారు. విద్యార్థులలో మహనీయుల సిద్ధాంతాల పట్ల అవగాహన కల్పించేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, టాప్-3 విజేతలకు భారత రాజ్యాంగం, మహనీయుల తత్వశాస్త్రం గురించిన పుస్తకాలను బహుమతులుగా అందజేయడం జరుగుతుందన్నారు. వేడుకల సందర్భంగా నిర్వహించే ర్యాలీలు, మైక్ సెట్ల వినియోగం విషయంలో ముందస్తుగా సంబంధిత అనుమతులు తీసుకోవాలని సూచించారు. ర్యాలీ మార్గాలు, సమయాలను పోలీసు అధికారులతో సమన్వయం చేసుకోవాలని కోరారు. ఈ జయంతి వేడుకలను అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ, మున్సిపల్ ద్వారా జయంతి వేడుకల నిర్వహణకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో జయంతి వేడుకలు విజయవంతం చేయాలని, మున్సిపల్ శాఖ ద్వారా శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్ దీపాలంకరణ, ఇతర అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందనీ వివరించారు. అనంతరం కుల సంఘాల నాయకులు బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ల చిత్రపటాన్ని కలెక్టర్ కు అందజేశారుఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి సునీత కుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, ఇతర అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్ జిల్లా మానిటింగ్ కమిటీ సభ్యులు శశికాంత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చొరవతో 3 కొత్త విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు

ప్రతీ అడుగు వైపు అభివృద్ధి వైపు
ధన్నూర్, కుప్టి, కుచులపూర్ విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు
విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఈనెల 6వ తేదీన భూమిపూజ



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ పార్టీలో ఏవైనా, ప్రజల పక్షాన, ప్రజా అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడి బోథ్ నియోజకవర్గ ప్రజలు తనపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బోథ్ మండలంలోని ధన్నూర్ బి గ్రామంలో మంజూరు అయిన విద్యుత్ సబ్ స్టేషన్ స్థలాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరిశీలించారు బోథ్ మండలంలోని ధన్నూర్ బి గ్రామంలో, నెరడిగొండ మండలంలోని కుప్టి గ్రామంలో, తలమడుగు మండలంలోని కుచులపూర్ గ్రామంలో నూతనంగా విద్యుత్ సబ్ స్టేషన్లు కావాలని పలు మార్లు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంత్రులను, అధికారులను కలిసి విన్నవించారు. అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉట్నూర్ మండలంలోని పెర్కాగుడా గ్రామానికి విచ్చేసినప్పుడు సైతం వినతిపత్రం అందజేయగా ఎట్టకేలకు బోథ్ నియోజకవర్గంలోని బోథ్ మండలంలో ధన్నూర్ బి, నెరడిగొండ మండలంలోని కుప్టి కుమారి మరియు తలమడుగు మండలంలోని కుచులపూర్ లో నూతనంగా 3 విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన ప్రతీ

హామీ నెరవేర్చుకునే దిశగా అడుగులు వేస్తానని, ప్రతిపక్ష ఎమ్మెల్యే అయిన ప్రజా సమస్యలకై అందరినీ సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి వైపే వెళ్తానని తెలిపారు. ఇట్టి సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఈనెల 6వ తేదీన బజార్ హత్నూర్ మండలంలోని పిప్రి గ్రామంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

# కామగిరిలో వైభవంగా 'ఇందిరమ్మ' గృహ ప్రవేశం

## ముఖ్య అతిథిగా హాజరై ఇళ్లను ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఇచ్చోడా న్యూస్ ఇచ్చోడ మండలంలోని కామగిరి గ్రామంలో బుధవారం పండుగ వాతావరణం నెలకొంది. గ్రామానికి చెందిన ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు కారదరపు పల్లవి, విశాల్ నూతనంగా నిర్మించుకున్న ఇళ్ల గృహప్రవేశ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఇళ్లను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ పథకాలు వారి జీవనోపాధిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఎంపీడీవో రవీందర్, ఎంఆర్ఐ ఇమ్రాన్ ఖాన్, ఏఈ హర్ష, జీపీఓ కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్థానిక సర్పంచ్ సుప్రియ కలెక్టర్ గారికి సాదర స్వాగతం పలికారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పంచాయతీ ముందు ఇలానే ఉంటే ఊరంతా పరిస్థితి ఎలా.?

ఉప్పునుంతల.అమృత్ తెలంగాణ: ఉప్పునుంతల మండలం గువ్వలోనిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం గేటు ముందు ఉన్న పశువుల నీటి తొట్టి అపరిశుభ్రంగా మారి అధికారుల పనితీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామానికి ఆదర్శంగా ఉండాల్సిన పంచాయతీ కార్యాలయం ముందే నాచుగా పేరుకుపోయి నీరు కలర్ మారటం వల్ల ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలిస్తోంది. అదీగాక నేడు గ్రామ సభ నిర్వహిస్తున్న సంగతి తెలిసి ఉండి ఈ దుస్థితి బయటపడడం మరింత చర్చనీయాంశమైంది. ప్రజలకు అభివృద్ధి హామీలు ఇస్తున్న అధికారులు, కనీస పరిశుభ్రతను కూడా పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. నీటి తొట్టిలో నిల్వ నీరు ఉండటంతో ఈగలు, దోమలు విపరీతంగా పెరిగి రాత్రి వేళల్లో ఇళ్లపై దాడి చేస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల బెడదతో అనారోగ్యాలు పెరుగుతున్నా అధికారులకు పట్టడం లేదని విమర్శిస్తున్నారు. "పంచాయతీ కార్యాలయం ముందే ఈ పరిస్థితి ఉంటే గ్రామం మొత్తం పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు" అంటూ బాటసారులు కూడా తీవ్రంగా స్పందిస్తున్నారు.

# మూగజీవాలకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

ఊరుకొండ :అమృత్ తెలంగాణ: ఊరుకొండ మండలంలోని అన్ని గ్రామాల్లోని పాడి రైతులు, పశుపోషకులు మూగజీవాలకు గాలికుంటూ నివారణ టీకాలు తప్పనిసరి వేయించుకోవాలని మండల పశువైద్య అధికారి డాక్టర్ రాజేశ్ కుమార్ అన్నారు. బుధవారం ఊరుకొండ మండల కేంద్రంలో గాలికుంటు వ్యాధి నివారణ ప్రచార రథం ఊరుకొండ మండలానికి వచ్చిన సందర్భంగా మండల పశువైద్య అధికారి డాక్టర్ రాజేశ్ కుమార్ మాట్లాడారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల పాడి రైతులు తమ మూగ జీవాలకు తప్పనిసరిగా గాలికుంటు నివారణ టీకాలు వేయించుకోవాలని.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్రయమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఏలేటి రాంరెడ్డి,






అమృత్ తెలంగాణ మెట్టుపల్లిఏప్రిల్ 01: బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా ఏలేటి రాంరెడ్డి. ప్రధాన కార్యదర్శిగా నల్లా రాజేందర్. కార్యవర్గ సభ్యులు బుధవారం ప్రమాణ స్వీకారం చేసారు. ఈ నెల 30 న జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన బార్ అసోసియేషన్ కార్యవర్గం చేత ఎన్నికల అధికారులు జిల్లా వెంకటేశ్వర్లు,ఏలేటి శ్రీనివాస్ రెడ్డి, పుప్పాల భానుమూర్తి లు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్బంగా నూతన అధ్యక్షులు రాంరెడ్డి మాట్లాడుతూ, బార్ అసోసియేషన్ అభివృద్ధి తో పాటూ, న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం పూర్వ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి బార్ అసోసియేషన్ కి సంబందించిన రికార్డులు అందజేశారు. అనంతరం ప్రెసిడెంట్ రాంరెడ్డిని మరియు ఎన్నికల అధికారుల్ని న్యాయవాదులు సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం లో న్యాయవాదులు రాజ్ మహ్మద్,కొండా ప్రవీణ్ కుమార్,ఏలేటి నరేందర్ రెడ్డి, పుప్పాల రాంభూపాల్, పోలకొండదయాకర్ వర్మ,బద్దం లక్ష్మారెడ్డి, గడ్డం శంకర్ రెడ్డి, బోద లక్ష్మణ్, అలాల సత్యనారాయణ, పసునూరి శ్రీనివాస్, పడిగేల శ్రీనివాస్, రాంపల్లి జగన్, బిగుల్లా శంకర్, మార్క వంశీకృష్ణ, ద్యావని సత్యనారాయణ, వెల్మల స్వప్న రావు, ఉన్నారు.

# ట్రస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## - నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు




మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఏప్రిల్ 01:నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు కోరారు. బుధవారం పట్టణంలోని శ్రీ దుర్గా మెస్ వద్ద కొండగట్టు పాదయాత్రకు వెళుతున్న హనుమాన్ దీక్ష భక్తులకు నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు ఆంజనేయ స్వామి దీక్ష భక్తులకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుమారు గత పాతిక సంవత్సరాలుగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ట్రస్ట్ ద్వారా ఎంతోమంది పేద ప్రజలను ఆదుకున్నామని వివరించారు. ప్రజలు ట్రస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, ఆంజనేయ స్వామి దీక్ష భక్తులు, మున్సిపల్ కౌన్సిలర్ బొడ్ల ఆనంద్, మర్రి నర్సయ్య, కొయ్యల లక్ష్మణ్, ధర్మేందర్, దోమకొండ రమేష్, గన్నారపు వేణు తదితరులు పాల్గొన్నారు.


# సభా స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ..



బజార్ హత్నూర్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిప్రి గ్రామంలో సభ స్థలాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ లు కలిసి స్థలాన్ని పరిశీలించారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం పిప్పిరి గ్రామంలో ఈనెల 6 తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు పి సుదర్శన్ రెడ్డి, జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు లు హాజరవుతున్నట్లు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా నరేష్ జాదవ్, కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ లు పేర్కొన్నారు.ఈ సందర్బంగా డా నరేష్ జాదవ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆదిలాబాద్ జిల్లాకి రావడం ఇది నాలుగవ సారని ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి కి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారు అనడానికి ఇది నిదర్శనమని ఆయన అన్నారు. ఈ నెల 6 వ తేదీ న సభ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి, పిప్రి గ్రామ సర్పంచ్ కృష్ణకాంత్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లక్ష్మా రెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్,ఇచ్చోడా మార్కెట్ చైర్మన్ కొమురం కోటేష్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు లోలపుపోశెట్టి, బద్దంపురుషోత్తం రెడ్డి, ఇచ్చోడా మండల కాంగ్రెస్ అధ్యక్షులు నారాయణ రెడ్డి, బజార్హత్నూర్ మండల అధ్యక్షులు జల్కె పాండురంగ్,బోథ్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డి, బోత్ నియోజకవర్గ మైనారిటీ చైర్మన్ ముస్తఫా, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధాప్య పింఛన్ కోసం ప్రజావాణిలో వృద్ధురాలి వినతి






జగిత్యాల అమృత్ తెలంగాణ ఏప్రిల్ 01: జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వృద్ధురాలు తన సమస్యను వినిపించారు. మెట్ పల్లి మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు గాజులపేటకు చెందిన పానుగంటి ఆశగంగు (87) వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ ఫిర్యాదు చేశారు.తాను వృద్ధాప్యంలో ఉన్నప్పటికీ ఇప్పటివరకు పింఛన్ మంజూరు కాలేదని, జీవనోపాధికి తీవ్ర ఇబ్బందుల, ఎదుర్కొంటున్నానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తగిన ఆధారాలు ఉన్నప్పటికీ పింఛన్ లభించకపోవడంతో అధికారులను ఆశ్రయించినట్లు తెలిపారు.కావున తన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వెంటనే వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆమె మనవి చేశారు.

# ప్రేమలు బ్యూటీకి మరో బంపర్ ఆఫర్..!




తెలుగులో ఎప్పటి నుంచో నటించాలని ఉన్నా సరైన కథ దొరక్క సైలెంట్ గా ఉంది మమితా బైజు. మలయాళ భామ మమితా బైజు ప్రేమలు సినిమాతో సౌత్ లో సూపర్ క్రేజ్ ని తెచ్చుకుంది. ప్రేమలు ఒక రెగ్యులర్ లవ్ స్టోరీనే కానీ అందులో నటించిన మమితా తన క్యూట్ లుక్స్, ఎక్స్ ప్రెషన్స్ తో యువత హృదయాలను దోచేసింది. ప్రేమలు బ్యూటీకి వచ్చిన ఈ క్రేజ్ ని క్యాష్ చేసుకోవాలని దర్శక నిర్మాతలు ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా టాలీవుడ్ లో మమితా బైజుకి ఉన్న ఫ్యాన్స్ దృష్టిలో ఉంచుకుని ఆమెను ఇక్కడ సినిమాల్లో తీసుకోవాలని చూస్తున్నారు. ఇప్పటికే మాస్ మహరాజ్ రవితేజ సినిమాలో మమితా నటిస్తుందని తెలుస్తుంది. కిశోర్ తిరుమల డైరెక్షన్ లో చేస్తున్న అనార్కలి సినిమాలో మమితా బైజు నటిస్తుందని టాక్. ఈ సినిమాలో కయదు లోహార్ కూడా మరో హీరోయిన్ గా నటిస్తుందని చెబుతున్నారు. ఐతే ఈ సినిమాతో పాటుగా మమితా టాలీవుడ్ లో మరో బంపర్ ఆఫర్ అందుకుందని ఫిల్మ్ నగర్ టాక్. తెలుగులో ఒక క్రేజీ సినిమాలో హీరోయిన్ గా మమితాని ఓకే చేశారట. క్రేజీ హీరో స్టార్ డైరెక్టర్ కాంబినేషన్ లో రాబోతున్న ఈ సినిమాలో హీరోయిన్ పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని తెలుస్తుంది. మమితా కూడా స్టోరీ వినగానే కనెక్ట్ అయ్యిందట. తెలుగులో ఎప్పటి నుంచో నటించాలని ఉన్నా సరైన కథ దొరక్క సైలెంట్ గా ఉంది మమితా బైజు. ఐతే ఇప్పుడు అమ్మడు వరుస తెలుగు సినిమాలు చేసేందుకు రెడీ అయ్యింది. రవితేజ సినిమాలో మంచి రోల్ చేస్తుందని తెలుస్తుండగా ఈ సినిమాతో పాటు మరో కొత్త సినిమాకు లాక్ అయినట్టు తెలుస్తుంది. స్క్రీన్ మీద మమితా క్యూట్ ఎక్స్ ప్రెషన్స్ కుర్రాళ్లను గిలిగింతలు పెట్టిస్తుంది. అందుకే యూత్ లో ఆమెకు ఉన్న ఈ క్రేజ్ ని పర్ఫెక్ట్ గా వాడుకోవాలని చూస్తున్నారు. మమితా బైజు తెలుగుతో పాటుగా తమిళ్, మలయాళ సినిమాల్లో రాణిస్తుంది. ప్రస్తుతం అమ్మడు దళపతి విజయ్ జన నాయగన్ లో కూడా ఇంపార్టెంట్ రోల్ చేస్తుంది. ఆ సినిమాలో పూజా హెగ్డే కూడా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. సౌత్ లో తన మార్క్ నటనతో ఆకట్టుకుంటున్న మమితా తెలుగులో బిజీ హీరోయిన్ గా ఛాన్స్ లు అందుకోవాలని చూస్తుంది.

# టాప్ స్టార్లు చేయలేనిది విజయ్ చేస్తున్నాడు



ఇండస్ట్రీలో ఒకరు చేయాల్సిన సినిమాలు మరొకరికి వెళ్లడం చాలా కామనైపోయింది. ఇండస్ట్రీలో ఒకరు చేయాల్సిన సినిమాలు మరొకరికి వెళ్లడం చాలా కామనైపోయింది. ఈ మధ్య అది మరీ ఎక్కువైపోయింది. 2023లో హాయ్ నాన్న సినిమాతో డైరెక్టర్ గా టాలీవుడ్ కు పరిచయమైన శౌర్యువ్ మొదటి సినిమాతోనే మంచి హిట్ ను తన అకౌంట్ లో వేసుకున్నాడు. హాయ్ నాన్న లాంటి కత్తిమీద సాము కథను అతను డెలివర్ చేసిన విధానం అందరినీ మెప్పించింది. దీంతో హాయ్ నాన్న తర్వాత శౌర్యువ్ ఎవరితో సినిమా చేస్తాడనే ఆసక్తి అందరిలోనూ పెరిగిపోయింది. కానీ ఆ సినిమా రిలీజై ఏడాది దాటినా ఇప్పటికీ శౌర్యువ్ తన నెక్ట్స్ మూవీని అనౌన్స్ చేసింది లేదు. మధ్యలో ఎన్టీఆర్ తో సినిమా చేస్తాడని అన్నారు కానీ అది పట్టాలెక్కలేదు. ఎన్టీఆర్ కోసం శౌర్యువ్ ఓ పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాను రెడీ చేసుకున్నాడు. ఆ యాక్షన్ మూవీని ఎన్టీఆర్ తో పట్టాలెక్కించడానికి శౌర్యువ్ ఎన్నో రకాలుగా ప్రయత్నించాడు కానీ తారక్ షెడ్యూల్ పలు సినిమాలతో లాక్ అయిపోవడంతో ఈ టాలెంటెడ్ డైరెక్టర్ అదే కథతో మరో హీరోని సంప్రదించినట్టు తెలుస్తోంది. ఆ హీరో మరెవరో కాదు టాలీవుడ్ టాలెంటెడ్ హీరో, రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి తో కింగ్‌డమ్ సినిమా చేస్తున్న విజయ్, ఆ తర్వాత రవికిరణ్ కోలా తో ఓ సినిమా, రాహుల్ సాంకృత్యన్ తో ఓ సినిమాకు కమిట్ అయిన విషయం తెలిసిందే. ఈ రెండింటి తర్వాత విజయ్ చేయబోయే సినిమా శౌర్యువ్ తోనే అని సమాచారం. దీని గురించి ఇంకా అఫీషియల్ అనౌన్స్‌మెంట్ లేదు కానీ ఇప్పటికే శౌర్యువ్- విజయ్ మధ్య డిస్కషన్స్ ఆఖరి దశకు చేరుకున్నాయంటున్నారు. అయితే గతంలో గౌతమ్ తిన్ననూరి, రామ్ చరణ్ తో సినిమా చేయాలనే ఆలోచనతో అతనికి ఓ కథ చెప్పగా, అది అనౌన్స్‌మెంట్ వరకు వచ్చి ఆగిపోయింది. అదే కథను గౌతమ్ ఇప్పుడు విజయ్ తో కింగ్‌డమ్ పేరుతో తెరకెక్కిస్తుండగా, ఇప్పుడు ఎన్టీఆర్ తో చేద్దామని శౌర్యువ్ రాసుకున్న కథను కూడా విజయే ఒప్పుకోవడం విశేషం.

# మహేష్-బన్నీల్లో ముందొచ్చేది ఎవరు?



ఇండియాస్ మెస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ లుగా ఎస్ ఎస్ ఎంబీ 29- ఏఏ 22 చిత్రాలు హైలైట్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఇండియాస్ మెస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ లుగా ఎస్ ఎస్ ఎంబీ 29- ఏఏ 22 చిత్రాలు హైలైట్ అవుతోన్న సంగతి తెలిసిందే. సూపర్ స్టార్ మహేష్ కథానాయకుడిగా రాజమౌళి తెరకెక్కిస్తోన్న అడ్వెంచర్ థ్రిల్లర్ పై అంచనాలు పీక్స్ లో ఉన్నాయి. ఇప్పటికే రెండు షెడ్యూళ్ల షూటింగ్ పూర్తయింది. ఈ సినిమా పాన్ ఇండియాని దాటి పాన్ వరల్డ్ నే షేక్ చేస్తుందనే అంచనాలున్నాయి. అటు ఐకాన్ స్టార్ 22 సెట్స్ కు వెళ్లకముందే భారీ అంచనాలు నెలకొంటున్నాయి. - రీ-రిలీజ్ బ్లాస్ట్: నార్త్ అమెరికాలో 'జవాన్' లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత అట్లీ టేకప్ చేసిన ప్రాజెక్ట్ కావడంతో అంచనాలు పీక్స్ లో ఉన్నాయి. అయితే ఇప్పుడీ రెండు సినిమాల్లో ఏది ముందు రిలీజ్ అవుతుంది? అన్నది ఆసక్తికరంగా. ఎస్ ఎస్ ఎంబీ 29 రిలీజ్ ఏడాదిని రాజమౌళి ఇంకా ప్రకటించలేదు. ఎలా లేదన్నా ఏడాదిన్నర తర్వాతే ఆ సినిమా రిలీజ్ ఉండే అవకాశం ఉంది. ఇంకా అంతకు మించే సమయం తీసుకునే ఛాన్స్ ఉంది. బన్నీ చిత్రం ఇంకా ప్రారంభమే కాలేదు. ఈ సినిమా మహేష్ కి పోటీగా ఎలా అంటారా? అట్లీ నుంచి రిలీజ్ అయిన సినిమా లేవి ఇంత వరకూ డిలే కాలేదు. చెప్పిన సమయానికే రిలీజ్ అయ్యాయి. అట్లీ వేగంగా పూర్తి చేసి రిలీజ్ చేస్తాడు. అయితే అవన్నీ కమర్శియల్ చిత్రాలు కాబట్టి సాధ్యమైంది. కానీ బన్నీ సినిమా టెక్నికల్ అంశాలతోనూ ముడి పడి ఉంది. అలాంటప్పుడు సమయం కూడా ఎక్కువగానే పడుతుంది. ఇప్పుడెలా సాధ్యమంటే? అట్లీ ప్రారంభానికి ముందే ఓ ప్రణాళికతో రంగంలోకి దిగాడు. ప్రీ ప్రొడక్షన్ స్టేజ్ నుంచే పోస్ట్ ప్రొడక్షన్ కి సంబంధించిన పనుల కోసం హాలీవుడ్ స్టూడియోలతో సంప్రదింపులు జరుపుతున్నాడు.

# అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# సీతమ్మ జీవితాన్నే మార్చేసిన ఘటన!




అనుకోకుండా ఓ రోజు ఓ స్నేహితురాలు మరాఠీ షో ఆడిషన్ గురించి చెప్పడంతో అక్కడ పాల్గొందిట. మరాఠీ మాతృ భాష కావడంతో పెర్ఫార్మెన్స్ తో ఇరగదీసిందట. మృణాల్ ఠాకూర్ అలియాస్ సతీమ కెరీర్ దేదీప్యమానంగ సాగిపోతున్న సంగతి తెలిసిందే. 'సీతారామం' సక్సెస్ తర్వాత గ్యాప్ వచ్చినా? వరుస ప్రాజెక్ట్ లతో ఒక్కసారిగా బిజీ అయింది. ప్రస్తుతం బాలీవుడ్ లోనే ఐదారు సినిమాలు చేస్తోంది. ఇందులో 'డెకాయిట్' చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీలోనూ తెరకెక్కి స్తున్నారు. తెలుగులో అవకాశాలు వస్తున్నా? కథలు నచ్చకపోవడంతో అంగీకరించడం లేదు. అలా చాలా ప్రాజెక్టులే వదులుకుంది. పారితోషికంతో పనిలేకుండా కేవలం కథాబలం...సవాల్ విసిరే పాత్రలే కావాలం టోంది. కథల విషయంలో అంత బలంగా నిలబడింది కాబట్టే సక్సెస్ లు అందుకుం టుంది. అయితే నటిగా ఇంత బిజీ అవ్వడానికి కారణమైన కెరీర్ మూలాలను మృణాల్ మరోసారి గుర్తు చేసుకుంది. నటన పట్ల తనకు ఉత్సాహం ఉన్నా? దాన్ని ఎలా ఆచరణలో పెట్టాలో తెలియక చాలా ఇబ్బంది పడిందిట. తన కలను ఎలా స్వీకరిస్తారో తెలియక తనలో ఫ్యాషన్ ను గురించి ఎప్పుడూ కుటుంబ సభ్యులతో పంచు కోలేదుట. అనుకోకుండా ఓ రోజు ఓ స్నేహితురాలు మరాఠీ షో ఆడిషన్ గురించి చెప్పడంతో అక్కడ పాల్గొందిట.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com